# హైదరాబాద్‌లో 100 ఎంబిపిఎస్ ఇంటర్నెట్

## యాక్ట్ గ్రూపు సిఇవో బాల మల్లాది వెల్లడి

ఆంధ్రభూమి బ్యూరో

హైదరాబాద్, ఫిబ్రవరి 16: ఆప్టికల్ ఫైబర్ ఆధారిత ఇంటర్నెట్ టెక్నాలజీని అందిస్తున్న అట్రియా కన్వర్జెన్స్ టెక్నాలజీస్ (యాక్ట్) హైదరాబాద్‌లో 100 ఎంబిపిఎస్ ఇంటర్నెట్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు 100 ఎంబిపిఎస్ ప్లాన్‌ను సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో యాక్ట్ గ్రూపు సిఇవో బాల మల్లాది ఆవిష్కరించారు. రాజధాని హైదరాబాద్‌లో ఇంటర్నెట్ సేవలందిస్తున్న ప్రముఖ సంస్థ బీమ్ ఫైబర్‌ను కొనుగోలు చేసినట్లు ఆయన చెప్పారు. ఇక నుంచి యాక్ట్ ఫైబర్ నెట్‌గా తాము ఇంటర్నెట్ సేవలందించనున్నామని తెలిపారు. ఇలా ఉండగా ప్రస్తుతం 5, 20, 100 ఎంబిపిఎస్‌ల నూతన ప్లాన్ ధర రూ. 650 నుంచి ప్రారంభమవుతుందని బాల మల్లాది అన్నారు. కాగా 4, 15 ఎంబిపిఎస్‌లో ఉన్న వారు ఏప్రిల్ 1 నుంచి 5, 20 ఎంబిపిఎస్ ప్లానులోకి ఆటోమేటిక్‌గా అప్‌గ్రేడ్ అవుతారని వివరించారు.